Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారం

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 189 విశాఖపట్నం, 09 మే 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com,పేజీలు : 8 వెల : రూ.2.00

'కేంద్ర నివేదికలు ఎల్లో మీడియాకు కనబడటం లేదా?'

తాడేపల్లి : ఎల్లో మీడియా రాతలపై మరోసారి మండిపడ్డారు మంత్రి గుడివాడ అమర్‌నాథ్. రాష్ట్రంలో జరుగుతున్న పారిశ్రామిక ప్రగతిని చూసి ఎల్లో మీడియా తట్టుకోలేకపోతుందన్నారు మంత్రి. భోగాపురం ఎయిర్‌పోర్ట్, సీపోర్ట్ నిర్మాణాలు ఎల్లో మీడియాకు ఎల్లో మీడియాకు కనబడటం లేదా? అని ప్రశ్నించారు.

'చంద్రబాబును అధికారంలోకి తెచ్చి గ్రాఫిక్స్ చూపించాలని ఆ మీడియా తపన పడుతోంది. మొన్ననే అదానీ డేటా సెంటర్‌కుశంకుస్థాపన జరిగింది. మొదటి వెపెల్ ని ఈ డిసెంబరు కి రామాయపట్నం పోర్టుకు తేవాలని సీఎం కృతనిశ్చయంతో ఉన్నారు. నాలుగు పోర్టులు, ఎయిర్పోర్టు, పారిశ్రామిక కారిడార్ నిర్మాణాలను చూసి తట్టుకోలేక పోతున్నారు. ఎల్లోమీడియా రాసే వార్తలు చూస్తుంటే వారికి సిగ్గుశరం లేదని అర్థం అవుతోంది. 2019 నాటికి ప్రభుత్వ ఉద్యోగులు నాలుగు లక్షలే ఉన్నారు. జగన్ వచ్చాక ఆరు లక్షల ఉద్యోగాలు అయ్యాయి.

పెరిగిన ఉద్యోగాలు ఎవరికి వచ్చినట్టో ఎల్లోమీడియా చెప్పాలి. ఎంఎస్ఎంఈ సెక్టార్ నుండి 12 లక్షల ఉద్యోగాలు వచ్చాయి. ఐటీ సెక్టార్లో భారీగా ఉద్యోగాలు వచ్చాయి. ఐటీలో మరో లక్ష ఉద్యోగాలు త్వరలోనే రాబోతున్నాయి. నాలుగు ఎలక్ట్రానిక్ సెక్టార్ లలో కూడా పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తున్నాయి.కొత్త పోర్టుల నిర్మాణ సమయంలో వేల మందికి అవకాశాలు వస్తున్నాయి.9 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం జరుగుతోంది. ఈజ్ ఆఫ్ బిజినెస్ లో మూడేళ్లుగా మనమే ఫస్ట్ ప్లేస్ లో ఉన్నాం. బల్క్ డ్రగ్ ప్రాజెక్టును మనమే సాధించాం. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నివేదికలు కూడా ఎల్లోమీడియా కు కనపడటం లేదు.

దేశంలోని అతిపెద్ద పారిశ్రామిక వేత్తలు వచ్చి పెట్టుబడులు పెడుతున్నట్టు ప్రకటించారు. అవేమీ ఈ ఎల్లోమీడియాకు, చంద్రబాబుకు కనపడటం లేదా?గ్లోబల్ ఇన్వెస్ట్ సమదమిట్ లో 13 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతున్నట్టు పారిశ్రామిక వేత్తలు ప్రకటించారు. తప్పుడు వార్తలు (మిగతా 2లో)

'వ్యక్తిగత విభేదాలు లేవు.. అక్రమాలను మాత్రమే ప్రశ్నిస్తున్నా'

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తనకు రామోజీరావుతో ఎటువంటి వ్యక్తిగత విభేదాలు లేవని, కేవలం ఆయన చేసిన అక్రమాలని మాత్రమే ప్రశ్నిస్తున్నానని మరోసారి స్పష్టం చేశారు మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్. చట్టాలు, నిబంధనలు అందరికీ ఒకేలా ఉండాలని, అందుకే ప్రజల్లో తిరుగు బాటు మొదలైందన్నారు ఉండవల్లి.

'రామోజీరావు సంస్థల చరిత్ర మొత్తం నా దగ్గర ఉంది - రామోజీరావుకు తెలియని విషయాలు కూడా నాకు తెలుసు. మార్గదర్శి చిట్‌ఫండ్ డబ్బును మార్గదర్శి ఫైనాన్షియర్స్ లో పెట్టారు. ఇదే విషయం ప్రశ్నిస్తే నాపై పరువునష్టం దావా వేశారు. రామోజీరావుకు చట్టం, నిబంధనలు వర్తించవా? రామోజీ

కేసులో వాస్తవాలు వెలుగుచూడాలన్నదే నా ఆకాంక్ష. రామోజీకి వైఎస్ఆర్సీపీ తప్ప అన్ని పార్టీలు మద్దతు పలుకుతున్నాయి. ప్రజల నుండి మద్దతు ఉండబట్టే నా పోరాటం కొనసాగుతోంది. దేశంలోని ఆర్థిక నేరాలకు ఇకనైనా వుల్‌స్టాప్ పడాలి. రామోజీరావు అయినా రూల్స్ పాటించాల్సిందే. చట్టాలు అందరికీ వర్తించాలన్నదే మా డిమాండ్ - చట్టాలకు లోబడే మార్గదర్శి డిపాజిట్లు సేకరించిందా?

ఈ అంశాన్ని ప్రశ్నించినందుకే ఉండవల్లిని ఈనాడు బ్యాన్ చేసింది. ఈ పోరాటంలో ఉండవల్లికి అన్ని వర్గాల మద్దతు ఉంది. 17 ఏళ్లుగా ఉండవల్లి చేస్తున్న పోరాటం చాలా గొప్ప విషయం. తప్పులను ఎత్తిచూపాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. ఉండవల్లి పోరాటం వల్లే రామోజీ అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. చట్టంలోని లోపాలను అడ్డుపెట్టుకుని తప్పించుకోవడం రామోజీరావుకు వెన్నతో పెట్టిన విద్య. నిబంధనలకు వ్యతిరేకంగా మార్గదర్శి వ్యవహరిస్తోంది. డిపాజిటర్లకు ఇవ్వాల్సిన డబ్బు తన దగ్గరే పెట్టుకుంది.

డిపాజిటర్లకు (మిగతా 2లో)

సుప్రీంకోర్టు తలుపు తట్టిన అమరావతి రైతులు

ఏపీ రాజధాని అమరావతి పరిధిలోని ఆర్-5 జోన్ అంశంలో దాఖలైన పిటిషన్‌పై వచ్చేవారం సుప్రీంకోర్టు విచారణ జరపనుంది. హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేస్తూ అమరావతి రైతులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కట్టా రాజేంద్రవరప్రసాద్ వర్సస్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పేరున ఈ పిటిషన్ దాఖలైంది. దీన్ని వెంటనే విచారణకు స్వీకరించాలంటూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనం ముందు పిటిషనర్ తరఫు న్యాయవాదులు మెన్షన్ చేశారు. వచ్చే వారం విచారణ చేపడతానని సీజేఐ ప్రకటించారు.

రాజధాని అమరావతి మాస్టర్‌ప్లాన్‌లో మార్పులు చేసి అన్ని జిల్లాలవారికి ఇళ్ళస్థలాలు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీచేసింది. ప్రభుత్వం ఇవ్వాలనుకుంటున్న ప్రాంతం ఎలక్ట్రానిక్ సిటీ నిర్మాణానికి కేటాయించారని, ప్రభుత్వ జీవోను నిలిపేయాలని రైతులు పిటిషన్ చేశారు. అయితే పిటిషన్ నిలిపివేయడానికి నిరాకరిస్తూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. వీటిని రాజధాని రైతులు సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. రైతులు స్వచ్ఛందంగా ఇచ్చిన భూములను ఒప్పందానికి విరుద్ధంగా కేటాయించడంపై స్టే విధించాలని కోరారు.

రాజధాని అమరావతి నిర్మాణానికి భూములు స్వచ్ఛందంగా ఇచ్చామని, రాజధానిలో జరిగే నిర్మాణాల కోసమే ఆ స్థలాలను వినియోగించాలికానీ పేదలకు ఇళ్లస్థలాల కింద ఎలా ఇస్తారంటూ అమరావతి రైతులు ప్రశ్నిస్తున్నారు. అయితే పేదలకు (మిగతా 2లో)

సత్వరం కేసులు పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సత్వరమే కేసులు పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ ఎంతగానో దోహదపడుతుందని సెక్రటరీ, డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ అథారిటీ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఎం.వి శేషమ్మ అన్నారు. సోమవారం మధ్యాహ్నం న్యాయ సేవా సదన్ ప్రాంగణంలో జరిగిన వెలికరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గౌరవ నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ న్యూఢిల్లీ వారి ఆదేశాల మేరకు ఈనెల. 13 వ తేదీన

శనివారం అన్ని జిల్లా కోర్టుల సముదాయాలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగు తుందని, ఈ అవకాశం ప్రజలందరూ వినియోగించుకోవాల్సిం దిగా కోరారు.

ఈ జాతీయ లోక్ అదాలత్ లో అన్ని సివిల్ కేసులు, మోటార్ యాక్సిడెంట్,చట్టపరంగా రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, మరియు ఫ్రీ లిటిగేషన్ కేసులు (చెక్కు బౌన్స్ కేసులు,బిఎస్ఎన్ఎల్) తదితర కేసులు రాజీ పడుటకు అవకాశం ఉన్నందున ప్రజలందరూ' రాజీయే రాజమార్గము" ద్వారా ఈ జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించు కోగలరని కోరారు.

ముగ్గురు ఐఏఎస్‌లకు పదోన్నతి

రాష్ట్రంలో ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులు అనిల్ కుమార్ సింఘాల్, ఎంటి కృష్ణబాబు, గోపాలకృష్ణ ద్వివేదీలకు ప్రమోషన్లు ఇస్తూ ప్రభుత్వం ఇవాళ ఉత్తర్వులు జారీ చేసింది.

ఏపీలో ఎన్నికల ఏడాది ఇప్పటికే పలువురు ఐఏఎస్ అధికారులు తాజాగా బదిలీ చేసిన ప్రభుత్వం.. ఇవాళ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులకు ప్రమోషన్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ముగ్గురిలో ఇద్దరు ప్రభుత్వంలోనూ, మరొకరు గవర్నర్ వద్ద కీలక స్థానాల్లో ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారులే కావడం విశేషం. ఈ ముగ్గురికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శులుగా పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ ముగ్గురు ఐఏఎస్ లను ప్రత్యేక ప్రధాన కార్యదర్శులుగా పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం జీవో ఇచ్చింది. వీరికి ఫిక్సెడ్ పే స్కేల్ రూ.2.25 లక్షలుగా నిర్ణయించారు. అలాగే వీరు ప్రస్తుతం ఉన్న పదవుల్లోనే కొనసాగిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఇవాళ ప్రమోషన్ పొందిన ముగ్గురు ఐఏఎస్ అధికారులూ వైసీపీ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత కీలక స్థానాలు పొందారు. ఒకరు సచివాలయ వ్యవస్థ రూపకల్పనలో కీలకంగా ఉంటే మరొకరు వైద్యారోగ్య, రవాణా శాఖల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. మరొకరు అంతకు ముందు టిటిడీలో కీలక స్థానంలో ఉంటూ గవర్నర్ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ ముగ్గురికీ వారి సీనియార్టీల ఆధారంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రధాన కార్యదర్శులుగా నియమించారు.

ప్రభుత్వం ప్రత్యేక ప్రధాన కార్యదర్శులుగా ప్రమోషన్ ఇచ్చిన వారిలో అనిల్ కుమార్ సింఘాల్ గవర్నర్ కార్యదర్శి హోదాలోనే కొనసాగబోతున్నారు. అలాగే ఎంటీ కృష్ణబాబు..ప్రస్తుతం నిర్వహిస్తున్న వైద్యారోగ్యశాఖ ముఖ్యకార్యదర్శిగానే కొనసాగుతారు. మరో ఐఏఎస్ గోపాలకృష్ణ ద్వివేదీ కూడా వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శిగా పాటు అర్బన్‌లేల కమిషనర్ గానూ కొనసాగుతారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

సిక్కు కార్పోరేషన్ ఏర్పాటు చేస్తాం : సీఎం భరోసా

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని అందించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో సిక్కులకు కూడా సీఎం జగన్ మోహన్ రెడ్డి శుభవార్త చెప్పారు. సిక్కుల కోసం ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయడానికి సీఎం జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

ఏపీ స్టేట్ మైనారిటీ కమిషన్ సభ్యుడు జతేందర్ జిత్ సింగ్ నేతృత్వంలో సిక్కు పెద్దలు సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సిక్కు పెద్దలతో ఈరోజు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సమావేశమైన జగన్మోహన్ రెడ్డి సిక్కుల సమస్యలను తెలుసుకుని,వారి విజ్ఞప్తి మేరకు సిక్కు కార్పొరేషన్ ఏర్పాటు చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

దాదాపు వందేళ్ల క్రితం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేర్వేరు ప్రాంతాలలో సిక్కులు నివాసం ఉంటున్నారని, సిక్కుల సంక్షేమం కోసం ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని వారు సీఎం జగన్మోహన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు .అంతేకాదు గురుద్వారాలకు ఆస్తి పన్ను మినహాయింపు ఇవ్వాలని, గురుద్వారాలో పూజారులైన గ్రంథీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పూజారులు, పాస్టర్లు మౌల్వీలకు ఇచ్చినట్టుగానే జీత భత్యాలు ఇచ్చి ప్రయోజనాలు కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఒక మైనారిటీ విద్యా సంస్థను పెట్టుకునేందుకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలు ఇవ్వాలని ,గురునానక్ జయంతి రోజైన కార్తీక పౌర్ణమి నాడు సెలవుదినంగా ప్రకటించాలని కూడా వారు కోరారు. సిక్కుల సమస్యలను తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పిన సీఎం జగన్ మోహన్ రెడ్డి వారు అడిగిన అన్ని విషయాలలోనూ సానుకూలంగా స్పందించారు. గురుద్వారాలకు ఆస్తి పన్ను మినహాయింపు పై (మిగతా 2లో)

నవీన్ పట్నాయక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పిన ఎంపీ నిరంజన్ బిషి

న్యూఢిల్లీ, (విశాఖ సమాచారమ్): ముఖ్యమంత్రి శ్రీ నవీన్ పట్నాయక్ కు క్రవారం రాష్ట్రంలోని కెందు ఆకుల కార్మికుల కోసం రెండవ దశలో 111 కోట్ల రూపాయల సహాయాన్ని ప్రకటించారు. ఈ సహాయం 2022 పంట సంవత్సరానికి అందుబాటులో ఉంటుంది. మొదటి దశలో రూ.83 కోట్ల సాయం నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. అదనంగా, కెందు ఆకు కార్మికులు రూ. 194 కోట్ల సహాయం పొందుతారు, ఇది ఒకే పంట సంవత్సరంలో ఆల్ టైమ్ రికార్డ్. దాదాపు 7.75 లక్షల మంది కెందు ఆకులను తెంచేవారు మరియు 40,000 మంది రెగ్యులర్ మరియు సీజనల్ కార్మికులు (బైండర్లు) ఈ సహాయం పొందుతారు. ప్రతి కెందు ఆకు తీయడానికి రూ. 1,000 ఆర్థిక సహాయంతో పాటు రూ. 200 మరియు రూ. 160 వాటర్ బాటిల్స్ మరియు చెప్పుల కోసం రూ. అదేవిధంగా ప్రతి కెందు ఆకు రెగ్యులర్, సీజనల్ కూలీకి రూ.1500 ఆర్థిక సాయం అందజేస్తామన్నారు.

కెందు ఆకులు సేకరించే రాష్ట్రంలోని జర్సుగూడ మినహా మిగిలిన 22 జిల్లాల లబ్ధిదారులకు ఈ సాయం అందు తుంది. ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసిన తర్వాత జూరాలకు చెందిన లబ్ధిదారులకు ఈ సాయం అందనుంది. మొదటి దశలో లబ్ధిదారులకు రూ.83 కోట్ల ఆర్థిక సాయం అందించడం గమనార్హం. ఈ ప్రకటన ప్రధానంగా షెడ్యూల్డ్ తెగలు మరియు షెడ్యూల్డ్ కులాల వర్గాలకు చెందిన కెందు ఆకుల కార్మికులు మరియు సీజనల్ సిబ్బంది జీవన ప్రమాణాలను మెరుగుపర చడంలో సహాయపడుతుంది. పార్లమెంటు సభ్యుడు శ్రీ నిరంజన్ బిషి కృతజ్ఞతలు తెలియజేసారు మరియు అటువంటి ప్రవ్య ఉపశమనం కోసం ముఖ్యమంత్రి పట్నాయక్‌కు ధన్యవా దాలు తెలిపారు. కార్మికులు మరియు సిబ్బంది పశ్చిమ ఒడిశాలోని ST మరియు SC వర్గాలకు చెందినవారు.

స్పందనపై మీ స్పందన 24 గంటల్లోనే తేల్చండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వినతుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించి, సంతృప్తి కరమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ కే ఎస్ విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో వివిధ మండలాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ శ్రీనివాసమూర్తి తో కలసి దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ మాట్లాడుతూ వినతుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారంలో నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచుకొని పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. స్పందన కార్యక్రమంలో స్వీకరించే ప్రతి దరఖాస్తును 24 గంటల్లో ఓపెన్ చేసి పరిష్కరించడమా లేదా తిరస్కరించడమా అనే అంశాలపై వివరణ ఇవ్వాలని తిరస్కరించదలిస్తే సరైన కారణాలు తెలపాలన్నారు. పెండింగ్ దరఖాస్తులపై సమీక్షించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రెవెన్యూ వినతులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

ఈ నెల 9వ తేదీన " జగనన్నకు చెపుదాం " అనే కార్యక్రమం ప్రారంభిస్తున్నామని తెలిపారు

అనంతరం ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ విశాఖపట్నం వారు 12 వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు హెల్ప్ సి ఎల్ టెక్నాలజీస్ అందిస్తున్న టెక్ బి ప్రోగ్రాం గోదపత్రికను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు.

అనంతరం ప్రజల దగ్గర నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. సోమవారం స్పందన కార్యక్రమంలో 173 విజ్ఞప్తులు అందాయి.

ఈ స్పందన కార్యక్రమంలో అర్డిఓ హుస్సేన్ సాహెబ్, ఎస్డీసీ లు రామ్మోహన్, పద్మలత, జ్యోతి మాధవి, జీవీఎంసీ ఎడిషనల్ కమిషనర్ ఎస్ఎస్ వర్మ, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్
మంగళవారం 09-05-2023

మూగ సాక్షులు

చుట్టూ ఎవరూ లేనప్పుడు తప్పుడు పనులకు తెగించడం మానవ బలహీనత...కానీ... "నేను ఒక్కడినే కదా ఉన్నాను, నన్ను ఎవరూ గమనించడం లేదు" అని మనిషి అనుకోవటం చాలా పొరపాటు.

1 మనిషి ఏ పని చేస్తున్నా నిశితంగా గమనించేవి మూగసాక్షులు బద్దెనిమిది ఉన్నాయి.

అవి నాలుగు వేదాలు, పంచభూతాలు, అంతరాత్మ, ధర్మం, యముడు, ఉభయ సంధ్యలు, సూర్య చంద్రులు, పగలు, రాత్రి. వీటినే 18అష్టాదశ మహా పదార్థాలుగా అంటారు.

ఈ మూగసాక్షులు మనిషిని అనుక్షణం నీడలా పర్యవేక్షిస్తుంటాయి.

ఇవి మనలోకంలోని న్యాయస్థానాల్లో సాక్ష్యం చెప్పకపోవచ్చునుగాని, వీటి గమనిక నుండి మనిషి తప్పించుకోవడం సాధ్యపడదు.

దీన్ని గుర్తించలేని కారణంగానే ఇవన్నీ జడ పదార్థాలేనని, సాక్ష్యం చెప్పడానికి పోరులేనివని మానవుడు భ్రమపడుతుంటాడు.

ఈ మహాపదార్థాలు రహస్యయంత్రాల వంటివి. అవి మనిషి ప్రతి చర్యనూ గమనిస్తూ చేస్తాయి. ఆ నివేదికల్ని విధికి చేరవేస్తాయి. అది వాటిని కర్మలుగా మలుస్తుంది.

మనిషి చేసే పనులు మంచి అయితే సత్కర్మలుగా, చెడ్డవి అయితే దుష్కర్మలుగా విధి నిర్ణయిస్తుంది . సత్కర్మలకు సత్ఫలాలు, దుష్కర్మలకు జరిమానాలు అమలవుతాయి.

అవి ఏవో మరుజన్మకో ఆ తరువాతో ఫలిస్తాయని అనుకోకూడదు, ఈ జన్మలోనే అమలు చేయబడవచ్చు. ఇది నిరంతరాయంగా సాగిపోయే సృష్టిపరిణామక్రమం.

అంతరాత్మ అనేది ఒకటుందని ప్రతి మనిషికీ తెలుసు. అది మనం చేసే పని మంచిదా ? చెడ్డదా ? అనే విషయాన్ని ఎప్పటికప్పుడే చెప్పేస్తుంది. కానీ అవేశం, కోపంతో విచక్షణ కోల్పోయిన వ్యక్తి అంతరాత్మ సలహాను కాలరాస్తాడు

కానీ అది అనర్థాలకు దారితీయటం మనందరికీ అనుభవమే. ఒక్కోసారి అంతరాత్మ నిలదీస్తున్నప్పుడు పళ్ళాల్తూపంతో సిగ్గుతో తలదించుకుంటాం.

కానీ దీన్ని మనమెవరితోనూ పంచుకోము. అందువల్ల అంతరాత్మ అనుభవపూర్వకంగా నిజమైనప్పుడు మిగతా పదిమోడు కూడా నిజమేనని గ్రహించగలగటం వివేకం.

నలుగురికీ తెలిసేలా దానధర్మాలు, క్రతువులు, పూజలు నిర్వహించాలన్న కుతూహలం అవివేకం.

అష్టాదశ సాక్షులు ఎల్లవేళలా గమనిస్తున్నాయంటే, ఎవరు చూడాలో వాళ్ళు చూస్తున్నట్లేగా అర్థం. ఈ ఎరుక కలిగినప్పుడు ఏ మనిషీ చెడ్డ పనులు చేయటానికి తెగించడు.

ఎవరు చూసినా చూడకపోయినా మంచితనంతో, తోటి వారికి సాధ్యమయినంత సహాయం చేయాలనే సత్సంకల్పంతో జీవితాన్ని గడపడం ఉత్తమం.

ఈ జ్ఞానం వల్ల మనిషి సాధ్యమైనన్ని మంచిపనులు చేయడానికి ప్రయత్నిస్తూ సుఖశాంతులకు నోచుకుంటాడు.

"డయల్ యువర్ మేయర్" కు 16, "స్పందన"కు 95 అర్జీలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): "డయల్ యువర్ మేయర్" కు 16, "స్పందన"కు 95 అర్జీలు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మతో కలసి జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో "డయల్ యువర్ మేయర్", "స్పందన" కార్యక్రమాలలో పాల్గొన్నారు.

ఆ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ "డయల్ యువర్ మేయర్" కార్యక్రమంలో 16 అర్జీలు వచ్చాయని, వాటిలో విభాగాల వారీగా ఇంజినీరింగ్ కు 4, టౌన్ ప్లానింగ్ కు 2, డిసి(రెవెన్యూ) కు 3, పబ్లిక్ హెల్త్ కు 2, యుసిడి కు 4, చీఫ్ వెటరినరి ఆఫీసర్ (సివిఒ) కు 1 వచ్చాయి. అలాగే "స్పందన" లో మొత్తం 95 ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో రెండవ జోన్ కు 15, మూడవ జోన్ కు 12, నాల్గవ జోన్ కు 12, ఐదవ జోన్ కు 6, ఆరవ జోనుకు 12, ఎనిమిదవ జోన్ కు 9, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 29 ఫిర్యాదులు, మొత్తము 95 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటిలో ఏ ఓ (పైనాన్స్) కు 2, పిఆర్ఓ కు 1, యుసిడికి 11, రెవెన్యూ నకు 7, ప్రజారోగ్యానికి 13, టౌన్ ప్లానింగ్ కు 38 ఫిర్యాదులు వచ్చాయి. వీటిని నిర్ణీత సమయంలో పరిష్కరించాలని తెలిపారు, ఆ అర్జీలపై అలసత్వం వహించిన అధికారిపై చర్యలు తీసుకునేందుకు ఉపేక్షించేది లేదని, "స్పందన" కార్యక్రమంలో కొంత మంది అధికారులు రానందున వారి నుండి వివరణ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత రెండు వారాలు నిర్వహించిన "డయల్ యువర్ మేయర్", "స్పందన"కు వచ్చిన అర్జీలు పరిష్కరించినట్లు నా వద్ద రిపోర్ట్ వుందని, దీని ఆధారంగా అయా అర్జీదారునితో నేరుగా మాట్లాడడం జరుగుతుందని, పరిష్కరించని అర్జీలు పరిష్కరించినట్లు చూపితే, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసి రావు, ప్రధాన ఇంజినీరు రవి కృష్ణ రాజు, ఎగ్జిమినర్ ఆఫ్ అకౌంట్స్ సి వాసుదేవ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ వి సునీత, డిసి(రెవెన్యూ) ఫణిరాం, సెక్రటరీ పి. నల్లనయ్య, ఎఫ్.ఎ & ఎ.ఓ మల్లికాంబ, డిపిఓ చంద్రిక, రీజనల్ ఫైర్ ఆఫీసర్ సి హెచ్ కృష్ణావాసం, పి.ఓ(యుసిడి) సూర్యకళ, డిసిపిలు, ఎసిపిలు, పర్యవేక్షక ఇంజినీర్లు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెలుగు మరియు సహకార సంఘాల ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పద్మనాభం, భీమిలి మండలాలలో ఆంధ్రప్రదేశ్ మార్కెఫెడ్ ఆధ్వర్యంలో వెలుగు మరియు సహకార సంఘాల ద్వారా మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు గావించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాధన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం వారి ఛాంబర్ లో మొక్కజొన్న కొనుగోలుగు సంబంధించి జిల్లా కొనుగోలు కమిటీ సమావేశం జిల్లా జాయింట్ కలెక్టర్ గారి అధ్యక్షతన జరిగినది. ఈ క్రాప్ చేయించి మొక్కజొన్న అమ్మదలచిన రైతులు తమ పేర్లను వారి యొక్క రైతు భరోసా కేంద్రాలలో VAA/VHA ని సంప్రదించి తేదీ 12-05-2023 వరకు నమోదు చేసుకోవలసిందిగా కోరారు.రైతు భరోసా కేంద్రాల వద్ద ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించిన రైతులనుండి ఏపీ మార్క్ ఫెడ్ వారి ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేయడం జరుగుతుంది అని తెలియ జేశారు ఒక క్వింటా ధర 1962/- గా ప్రభుత్వమెంట్ వారు నిర్ణయించడం జరిగింది. తేమ శాతం 14% కంటే తక్కువగా ఉండేలా ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి శాంపిల్ తీసుకొని రావాలని తెలియ జేశారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గిట్టుబాటు ధర పొందాలని కోరినారు. ఈ సమావేశానికి అప్పలస్వామి జిల్లా వ్యవసాయ అధికారి. శోభారాణి PD,DRDA, మిల్లర్ జిల్లా సహకార అధికారి, యాసిన్ అసిస్టెంట్ డైరెక్టర్ మార్కెటింగ్ సూర్య ప్రకాష్ జిల్లా సప్లై అధికారి కే రమేష్ జిల్లా మేనేజర్ ఏపీ మార్క్ ఫెడ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రెడిటేషన్ నిబంధనలు సరళీకరించాలి - ఏ.పి.యు.డబ్ల్యూ.జే

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): అక్రెడిటేషన్ నిబంధనలను సరళతరం చేయాలన్న డిమాండ్ ను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి. విజయకుమార్ రెడ్డి హామీఇచ్చారు.

నిబంధనలను సరళతరం చేసి అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ ఇవ్వాలని కోరుతూ సోమవారం వినతిపత్రం అందజేసిన ఏ.పి.యు.డబ్ల్యూ.జే. రాష్ట్ర ప్రతినిధి బృందానికి కమీషనర్ టి విజయకుమార్ రెడ్డి ఆమేరకు హామీ ఇచ్చారు.

అక్రెడిటేషన్ కు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏ.పి.యు.డబ్ల్యూ.జే. రాష్ట్ర ప్రతినిధి బృందం సోమవారం కమీషనర్ విజయకుమార్ రెడ్డి ని కలిసింది.

కమీషనర్ ను కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావు , ప్రధానకార్యదర్శి చందు జనార్దన్, ఐ.జే.యు. జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్ , జాతీయ కార్యవర్గ సభ్యుడు డా. ప్రసాద్ , ఏ.పి.ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏచూరి శివ , ఏ.పి. ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సాంబశివరావు , ఏ.పి.యు.డబ్ల్యూ.జే. రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.జయరాజ్ , డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బి.అక్కులప్ప , కార్యదర్శులు ఏ.జయప్రకాష్ , మండేల శ్రీరామమూర్తి , పి. రామసుబ్బారెడ్డి , కోశాధికారి ఏ.వి. శ్రీనివాసరావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చావా రవి , యూనియన్ సీనియర్ నాయకులు షేక్ బాబు , దారం వెంకటేశ్వరరావు , డి. నాగరాజు , జి.రామారావు తదితరులు ఉన్నారు.

75000 - 3లక్షల మధ్య సర్క్యులేషన్ ఉన్న పత్రికలకు అన్ని మండల కేంద్రాల్లో అక్రెడిటేషన్ ఇవ్వాలని, కొత్తజిల్లాల ఏర్పాటు నేపథ్యంలో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు జిల్లా కేంద్రాల్లో , వార్తా కేంద్రాల్లో ఒక్కొక్క యూనిట్ కు అదనంగా అక్రెడిటేషన్ ఇవ్వాలని యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేశారు.

చిన్నపత్రికలకు అక్రెడిటేషన్ సంఖ్యను పెంచాలని, ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికపై బస్సు పాస్ లు ఇవ్వాలని యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేశారు.

ఆమేరకు వినతిపత్రాన్ని కమీషనర్ కు అందచేసారు.

దానికి స్పందించిన కమీషనర్ టి. విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ అర్హులందరికీ అక్రెడిటేషన్ ఇచ్చేందుకు వీలుగా ఇప్పటికే కొన్ని నిబంధనలను సరళతరం చేశామని అన్నారు.

నిబంధనలు ఇంకా సరళతరం చేయాలన్న యూనియన్ డిమాండ్ ను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చర్చలలో పాల్గొన్న వారిలో జాయింట్ డైరెక్టర్లు కస్తూరి , కిరణ్ కుమార్, స్వర్ణలత తదితరులు ఉన్నారు. తమ సమస్యలపై సానుకూల నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తూ ఉన్నామని , లేనిపక్షంలో ఉద్యమించాల్సి ఉంటుందని యూనియన్ రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఐ.వి.సుబ్బారావు , చందు జనార్ధన్ మీడియాతో మాట్లాడుతూ స్పష్టం చేశారు.

అంతకుముందు ఏ.పి.యు.డబ్ల్యూ .జే రాష్ట్ర ఆఫీస్ బెరర్ల సమావేశం ఐ.వి. సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. జీవో 38 లోని నిబంధనలను యధాతథంగా అమలు చేస్తే అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ లభించే అవకాశం పోతుందని యూనియన్ నాయకుల సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది .ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు స్వామి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సత్తా చాటిన ఛెస్ ఛాంపియన్ వర్మ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్పెర్బ్ యాలో జరిగిన అంతర్జాతీయ చెస్ పోటీల్లో విశాఖకు చెందిన కలిదిండి హార్దిక్ వర్మ (7) సత్తా చాటి తొలి స్థానంలో నిలిచాడు.. అండర్ 7 క్లాసిక్, ర్యాపిడ్ విభాగాల్లో 1542 , 1774 రేటింగుతో వరల్డ్ ఛాంపియన్ అయ్యాడు..

మొత్తంగా ఎనిమిది రౌండ్లలో మూడు రౌండ్లలో విజయం, నాలుగు డ్రా, ఒక రౌండ్ లో ఓటమి అట ఇలా సాగింది. హార్దిక్ వర్మ అదే విధానం చూసి వివిధ దేశాల నుంచి వచ్చిన క్రీడాకారులు

విశ్వ విజేత తెలుగు తేజం

ఆశ్చర్యపోయారు..

అంతే కాదు గతంలో నేషనల్ యంగెస్ట్ ప్లేయర్ అవార్డు కూడా అందుకున్నాడు హార్దిక్..

మూడున్నరేళ్లకే ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం దక్కించుకున్నాడు.

మండల సర్వేయర్ పై స్పందన లో పిర్యాదు

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): నక్కపల్లి మండల సర్వేయర్ మూర్తి పై స్పందనలో ఫిర్యాదు చేశారు నక్కపల్లి మండలం నక్కపల్లి మేజర్ పంచాయతీ వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు స్పందన లో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసి వివరాలు తెలియజేశారు మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్న నక్కపల్లి స్మశాన వాటిక సర్వే హద్దులు విషయమై ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేకపోవడంతో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని కొండబాబు తెలిపారు. వీరితో పాటు మాజీ వార్డ్ సభ్యులు వైస్ ఎంపీపీ నానాజి సర్పంచ్ కుమారి ఎంపీపీ రత్నం తదితరులు ఉన్నారు.

జిల్లా ఎస్పీ "స్పందన" కార్యక్రమానికి 36 ఫిర్యాదులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు.

"స్పందన" ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించిన జిల్లా ఎస్పీ శ్రీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్.,

నేటి పోలీసు స్పందన కార్యక్రమానికి 36 ఫిర్యాదులు లలో ఆస్తి తగాదాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి.

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ గారు నేరుగా ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు ఇతర సమస్యలపై ఫిర్యాదు దారులు ఎస్పీ గారి ముందు స్వేచ్ఛగా వినిపించుకోగా, వారి సమస్యలపై ఎస్పీ గారు సానుకూలంగా స్పందించి, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ బి.విజయభాస్కర్ పాల్గొన్నారు.

సనీతా ట్రాన్స్‌డిసిప్లినరీ యాన్యువల్ రిసెర్చ్ వద్ద 100 ఉత్తమ పోస్టర్లకు సర్టిఫికెట్లు మరియు మెడల్స్ ప్రదానం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సిమాట్స్ ఇంజినీరింగ్ (ఎస్ఎస్ఈ) తమ వార్షిక సనీతా ట్రాన్స్‌డిసిప్లినరీ వార్షిక పరిశోధన సమావేశాన్ని దెన్నైలోని సనీతా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ టెక్నికల్ సైన్సెస్ వద్ద నిర్వహించింది. భవిష్యతోపై దృష్టి కేంద్రీకరించిన పరిశోధనా సదస్సులూ ఆవిష్కరణ మరియు సృజనాత్మకతపై సిమాట్స్ ఇంజినీరింగ్ దీనిని నిర్వహించడంతో పాటుగా ఇంజనీరింగ్, సాంకేతికత అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుంది.

సనీతా ట్రాన్స్‌డిసిప్లినరీ యాన్యువల్ రీసెర్చ్ (స్టార్) సదస్సులో 100 అత్యుత్తమ పోస్టర్లకు సర్టిఫికెట్లు మరియు మెడల్సను సిమాట్స్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్ ఎం వీరయ్యన్ అందజేశారు. ఈ సదస్సులో దాదాపు 1000 మంది తమ పోస్టర్లను ప్రదర్శించారు. డాక్టర్ సుధీర్‌కుమార్, డైరెక్టర్%--% కెపాసిటీ బిల్డింగ్, ప్రోగ్రామ్ మరియు హెడ్ ఆఫ్ యూనివర్శిటీ, ఇన్లా బీ శ్రీమతి ఎస్ సెల్వరాణి, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, భారత ప్రభుత్వం లు ముగింపోత్సవంలో అతిథులుగా పాల్గొని విజేతలను అభినందించారు.

సిమాట్స్ ఇంజినీరింగ్ డైరెక్టర్ డాక్టర్ రమ్య దీపక్ బీ సిమాట్స్ ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి రమేష్, సిమాట్స్ అనుబంధ కళాశాలల డీన్స్, ప్రిన్సిపాల్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సిమాట్స్ నిర్వహించే అత్యంత ప్రతిష్టాత్మక కార్యక్రమాలలో ఎస్-ఎస్ఈ వద్ద నిర్వహించే టెక్ స్టార్ సమ్మిట్ ఒకటి. ఈ సంవత్సరం 4000 అండర్ గ్రాడ్యుయేట్ రీసెర్చ్ ప్రాజెక్టులు, 17వేల ఇవాల్యుయేషన్స్ విద్యలో పరిశోధన మరియు వారసత్వం పరంగా సంస్థ ఆధిపత్యంను చూపుతాయి.

మంగళవారం 09-05-2022
శోభాకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయనం వసంత రుతువు
వైశాఖ మాసం

తిథి : బ. చవితి సా. 05.24
నక్షత్రం : మూల రా. 07.18 వ.
వర్జ్యం : సా. 05.45 ల 07.18 వ.

(మొదటి పేజీ తరువాయిలు)

'కేంద్ర నివేదికలు ఎల్లో మీడియాకు కనిబడటం లేదా?'

రాని ప్రజలను నమ్మించాలని వారి ప్రయత్నం. పరిక్రమల కోసం మేము చేస్తున్న కృషిని ప్రజలు గుర్తించారు. మూడు పారిశ్రామిక కారిడార్ లు ఉన్న ఏకైక రాష్ట్రం ఏపీ మాత్రమే. పరిశ్రమల నెలకొల్పేందుకు ఇక్కడ అవకాశాలు ఉన్నాయని పారిశ్రామిక వేత్తలు గ్రహించారు' అని అమర్‌నాథ్ స్పష్టం చేశారు.

'వ్యక్తిగత విభేదాలు లేవు.. అక్రమాలను మాత్రమే ప్రశ్నిస్తున్నా'

డబ్బు చెల్లిస్తే ఆ వివరాలను వెల్లడించవచ్చు కదా. చెల్లించాల్సిన డబ్బు మార్గదర్శి దగ్గర ఉందా?. అక్రమాలను నిరోధించేందుకే చర్యలు చేపట్టింది. వ్యవస్థలోని లోపాలను పత్రికలు ఎత్తిచూపాలి. ప్రభుత్వంలోని తప్పులను పత్రికలు చెప్పాలి. ఒక వ్యక్తి వ్యవస్థగా మారితే మార్గదర్శిలాంటి పరిస్థితి వస్తుంది. వ్యక్తిక్, పార్టీకి కొమ్ముకాసే విధంగా పత్రికలు వ్యవహరించకూడదు.

పొలిటికల్ మాఫియాతో మీడియా మాఫియా చేతులు కలిసిందిమార్గదర్శిలో అవకతవకలు జరిగిన మాట వాస్తవం. 1980 నుంచి మార్గదర్శిలో అవకతవకలు జరిగాయి. కొందరు గ్యారెంటీస్ ఇవ్వకపోవడం వల్ల చిట్ పాడుకున్న తర్వాత కూడా డబ్బు ఇచ్చేవారు కాదు. మార్గదర్శిలో అవకతవకల పై ప్రశ్నించేందుకు సీఐడీ వెళ్లినప్పుడు మంచం పై ఉన్నా సహకరించాననే చెప్పుకునేందుకే రామోజి యత్నం. చంద్రబాబు లేకుండా రామోజి లేరు.. రామోజి లేకుండా చంద్రబాబు లేరు' అని ఉండవల్లి తెలిపారు.

సుప్రీంకోర్టు తీర్పుపై తీర్పిన అమరావతి రైతులు

35 శాతం ఇళ్ళస్థలాలివ్వాలంటూ సీఆర్డీయే చట్టంలోనే ఉంది, కానీ వైసీపీ ప్రభుత్వం 5 శాతమే ఇచ్చింది హైకోర్టులో ప్రభుత్వ న్యాయవాది తన వాదనలను వినిపించారు. పేదలకు ఇళ్ళస్థలాలిస్తదంలో తప్పు లేదని, కోర్టు కూడా అన్నివర్గాల ప్రజలు రాజధానిలో ఉండాలంటోందనే విషయాన్ని గుర్తుచేశారు. ఈ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది.

ఏపీలో సిక్కు కార్పోరేషన్: సిక్కులకు శుభవార్త చెప్పిన సీఎం

సీఎం జగన్ ఆమోదం తెలిపారు. గురుద్వారాలలోని గ్రంథీలకు, జీతభత్యాలు, ప్రయోజనాలు చేకూర్చాలని ఆదేశించారు. కార్తీక పౌర్ణమి నాడు సెలవుదినంగా ప్రకటించేందుకు సానుకూలత తెలిపారు. మైనారిటీ విద్యా సంస్థను ఏర్పాటు చేసుకోవడానికి తన సహాయ సహకారాలు అందిస్తామని వారికి హామీ ఇచ్చారు.అంతేకాదు వచ్చే మంత్రివర్గ సమావేశాల్లో దీనికి సంబంధించి తీర్మానం కూడా చేస్తామని ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సిక్కు పెద్దలకు తెలిపారు.

జనసేన పార్టీలోకి పలువురు చేరిక



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణదెల నాగబాబు సమక్షంలో అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ పరుచూరి భాస్కరరావు ఆధ్వర్యంలో అదివారం జనసేన పార్టీ లోకి పలువురు చేరారు. అనకాపల్లి మండలం కి చెందిన వైసీపీ నాయకులు, రిటైర్డ్ ఎంపీడీఓ మజ్జి అర్జునరావు గారు తన 150మంది అనుచరులతో పార్టీలోకి చేరారు. ఆయనకు నాగబాబు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనకాపల్లి పట్టణం 84వ వార్డు కి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు శ్రీకాకులపు జగ్గారావు ,సీనియర్ మెగా ఫాన్స్ నాయకులు కొమ్మాజు రాజు తమ అనుచరులతో పార్టీలోకి చేరారు. వీరికి పార్టీ కార్యదర్శి గదసాల అప్పారావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం భాస్కరరావు గారు యలమంచిలి జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం కార్యక్రమం లో పాల్గొని సభ ను ఉద్దేశించి ప్రసంగించారు.

600 లీటర్లు సారా పులుపు ధ్వంసం

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలం లో మేజర్ పంచాయతీ కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధిలో సారా పులుపు ధ్వంసం చేసినట్టు కొత్తకోట సబ్ ఇన్స్పెక్టర్ ఎ. విభూషణ రావు తెలిపారు. వివరాలు లోకి వెళితే ఆర్. కొత్తూరు గ్రామం కొండ దగ్గర లో నాటు సారా తయారు అవుతుంది సమాచారం రావడం తో స్టేషన్ సిబ్బంది తో పాటు ఎస్ ఐ దాడులు నిర్వహించగా నాటు సారా తయారీకి అత్యంత అవసరం అయ్యే సుమారు 600 లీటర్లు బెల్లం పులుపు ని సారా తయారీకి ఉపయోగించే సామాన్లు ధ్వంసం చేసినట్టు కొత్తకోట ఎస్ ఐ తెలిపారు. నాటు తయారు చేసిన అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని అయన తెలిపారు

అల్లూరి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్వాతంత్ర్య సమర యోధుడు విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా కలెక్టర్ అల్లూరి చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం చేత పీడించ పడుతున్న అమాయక గిరిజనులకు ఆయన అండగా నిలిచి పోరాడాని చెప్పారు. అమాయకులు బలహీన వర్గాల వారికి ఎక్కడ అన్యాయం జరిగినా వారి తరుపున నిలిచి వారికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి పి.వెంకటరమణ చోడవరం సబ్బవరం పాలిటెక్నిక్ కళాశాల వార్డెన్లు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందనలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అందరికీ అభినందనలు అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి పేర్కొన్నారు. ఇటీవల పదవ తరగతి పరీక్ష ఫలితాలు వెల్లడి అయిన నేపథ్యంలో ఆమె మీడియాతో మాట్లాడారు. విద్యార్థి దశలో కఠోర శ్రమతో లక్ష్యాన్ని అందుకునేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో మన జిల్లా 5వస్థానం లో నిలవడం కూడా గొప్ప విషయం గా చెప్పారు. తల్లిదండ్రుల ఆకాంక్ష కనుగుణంగా విద్యార్థులు నడుచుకోవాలన్నారు. పరీక్ష ఫలితాల్లో ఫెయిల్ అయినా నిరాశ చెందనవసరం లేదన్నారు. పడిన కెరటం లేచక మానదని అనే విధేకానందుని స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని నడుచుకోవాలన్నారు . అదే స్ఫూర్తితో ముందుకెళ్ళాలన్నారు.

గృహ నిర్మాణానికి ఆర్థిక సాయం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక విజయరామరాజుపేట కు చెందిన ముగడ అప్పారావు పేటలో శ్రీ బాల గణపతి కాశీ విశ్వేశ్వర దేవాలయం అర్చకులు గృహ నిర్మాణం కోసం పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేసి తన సేవ భావాన్ని చాటుకున్నారు . సినీ నటుడు శోభన్ బాబు జయంతి వర్ధంతి కార్యక్రమాలను ప్రతి సంవత్సరం అత్యంత ఘనంగా నిర్వహిస్తూ ఈ ప్రాంతంలో శోభన్ బాబు వీరాభిమానిగా పేరుగాంచారు. ఈమధ్య కాలంలో ఆయన భార్య స్వర్గస్తులయ్యారు అమె పేరు మీదుగా. ఆధ్యాత్మిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నారు ఈ కార్యక్రమం లో.కోశాధికారి ఆళ్ల రామకృష్ణ కార్యదర్శి. బొడ్డేదాబుజ్జి ఆధ్వర్యంలో అప్పారావునగరు అందచేశారు.

దివాకర్ మృతికి మంత్రి రాజశేఖర్ సంతాపం

గాజువాక, (విశాఖ సమాచారమ్): ప్రజా సేవ నాయకులను కోల్పోవటం బాధాకరం ప్రజా సేవ చేసే నాయకులను కోల్పోవటం చాలా బాధాకరమని జాతీయ ఇంటక్ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు పక్కి ది వాకర్ సంతాపసభ ఆదివారం కుర్మన్నపాలెం శిష్టకరణాలు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిష్టకరణా లకు అండగా ఉండే దివాకర్ మృతి తీరని లోటని, ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. దివాకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల న్నారు. ప్రజలకు కష్టం అంటే వారికి మనోధైర్యం చెప్పి అండగా ఉండే మహా స్నత వ్యక్తి దివాకర్ అని పేర్కొంటూ నివాళులర్పించారు. అనంతరం పేద ప్రజ లకు దుప్పట్లు, వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కుర్మన్నపాలెం శిష్టకర ణాల అసోసియేషన్ కార్యదర్శి డి.సత్యారావు, అధ్యక్షుడు పీఎస్వీఎన్.గోపాల్, ప్రతినిధులు ఉర్జం ప్రసాద్, బగ్గం శ్రీనివాసపట్నాయక్, డబ్బీరు గురునాథరావు, బానంగి తిరుపతిరావు, కంటిమహంతి చంద్రమోహన్, ఎన్. వెంకటలక్ష్మి, ఎం పీ.సాయికృష్ణ, బలివాడ బుచ్చిబాబు, కృష్ణారావు పట్నాయక్, బీవీ ఎం.కృష్ణ, ఎం పీ.లలితకుమారి, శివరామశేఖర్, గర్భం నాగేశ్వరరావు, చిట్టితల్లి, పి.భాను, పి.ని రృల, డి.కళ్యాణి. గాజువాక, అగనంపూడి, ఉక్కునగరం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే,

టెండరు ప్రకటన నెం. **ET-WAT-South-11-2023,** తేదీ. **28.04.2023**

పని పేరు: వాల్తేరు డివిజన్ పరిధి లో 8 సంవత్సరాల కాలం పాటు USFD విధానపు ద్వారా పెట్టి, మరియు రైట్స్ తరఫి చేయబడిన నివాసరహిత మరియు నివాస వాటర్ పవర్ స్టేషనుల నిర్వహణకు.

సుమారుగా పని విలువ: ₹ **78,62,586.00.**

బయానా: ₹ **1,57,300/-.** పని పూర్తి చేయు కాలం: **12 (పన్నెండు)** నెలలు.

టెండరు మూసివేయు తేదీ మరియు సమయం: **23.05.2023** కు **1330** గంటలు.

ఇందు కు సంబంధించి మార్కెటింగ్ తర్వాత ఇ-టెండర్లకు సంబంధించి పాక్షిక / కొరియర్ / పోస్ట్ లేదా స్వయంగా తమ సంతకం లేకుండా కలెక్టర్ అల్లూరి పంపిణీదారులు అంగీకరించబడవు. అర్హతలు మార్పులేని ఇవ్వు చెల్లుబాటు కాకుండా పరిగణించబడతాయి మరియు ఎలాంటి ఎంక్వేరీలు లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరును సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు రూపక్రమములో పాటు **http://www.ireps.gov.in** వెబ్సైట్ నందు లభిస్తాయి.

మారిన పక్షమేను సదరు సమాచారము ఈ టెండరుకు సంబంధించి పైన మార్పులు/సవరణలు కోసం టెండరు మూసివేయు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడగలవని మరియు సహకరించగలరు.

డివిజనల్ రైల్వే మేనేజర్ (జనరల్ రూల్స్) వాల్తేరు

PR-139/O/23-24

వేసవి విజ్ఞాన శిబిరం గోడ పత్రిక ఆవిష్కరణ

పిఠాపురం, (విశాఖ సమాచారమ్): జిల్లా పౌర గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో మే 8వ తేదీ నుండి సుమారు నెల రోజులపాటు నిర్వహించబోయే వేసవి విజ్ఞాన శిబిరము నిర్వహణకు సంబంధించిన గోడ పత్రికను స్థానిక శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో ఆవిష్కరించడమైనది. ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు కథలు, కథనాలు, సృజనాత్మక కృత్యాలు, పుస్తక పఠనం , అముద్రిత కథలు చెప్పుట, చిత్రలేఖనం, పేపర్ ఆర్ట్, థియేటర్ ఆర్ట్ . మొదలగు అంశాలలో శిక్షణ ఇస్తున్నట్టు పిఠాపురం ప్రభుత్వ గ్రంథాలయ అధికారి దన్నిన శంకర్రావు తెలియజేశారు.

ఈ శిక్షణా కార్యక్రమాలు పిఠాపురం ఉప్పాడ బస్టాండ్ లోని బంగారమ్మ రావిచెట్టు ప్రక్కన గల ప్రభుత్వ గ్రంథాలయంలో మే 8వ తేదీ నుండి జూన్ 11వ తేదీ వరకు ఉదయం ఎనిమిది గంటలనుండి 12 గంటల వరకు నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం ప్రధాన కార్యదర్శి శ్రీ కొండేపూడి శంకరరావు, శ్రీ పెమ్మరాజు సత్య రామచంద్రరావు, ప్రభుత్వ ఉపాధ్యాయులు శ్రీనివాసు, కామరాజు మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ధాన్యం సేకరణ వేగంగా పూర్తి చేయాలి

అనకాపల్లి,రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా పల్లపు ప్రాంతాలలో ధాన్యం సేకరణ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా ప్రత్యేక అధికారి జె. నివాస్ తో కలిసి ఆయన రాంబిల్లి మండలంలో పర్యటించారు. దిమిలి మర్రిపాలెం మురుపాక గ్రామాలు పర్యటించారు. వాతావరణ కేంద్ర సూచనలను అనుసరించి వర్షాలు పడే అవకాశం ఉన్నదని తెలుస్తున్నందున వరి కోతలు చేయవద్దన్నారు. ధాన్యం సేకరణ పూర్తి కావస్తుందని అధికారులు తెలియజేశారు. అంతకుముందు దిమిలి గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. వైద్య సేవలను సీజనల్ వ్యాధులు, మందుల నిల్వలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. తరువాత మర్రిపాలెం గ్రామంలో వర్షాలకు పాడైన రోడ్డును పరిశీలించారు. ఈ పర్యటనలో డిఎంహెచ్వో డాక్టర్ ఏ హేమంత్, తాసిల్దార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

తాలగించిన గ్రామ సమన్వయ కర్తలకు ఉపాధి కల్పించండి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా వ్యాప్తం గా నిరక్షరాస్యత నిర్మూలనకు గ్రామాభివృద్ధికి కారణమైన సాక్షరభారత్ వయోజన విద్యాశాఖ సుమారు 9 సంవత్సరములు విశాఖపట్నం ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం అనకాపల్లి జిల్లాలో మేము అక్షరాస్యత కార్యక్రమంతో పాటు ప్రభుత్వం నిర్దేశించినటువంటి ఇతర శాఖల విధులను కూడా బాధ్యతతో నిర్వహించారు.గత ప్రభుత్వం జూన్ 2018 లో ఎం సి ఓ ,ఎసిఒ, లను తొలగించి. మాకు రావాల్సిన 9నెలలు జీతాలు నేటికీ చెల్లించ లేదు. అప్పటి ప్రతిపక్షం నేత నేటి ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి అధికారం లో వచ్చిన వెంటనే అందరికి ఉద్యోగాలు ఇ స్తామని హామీ యిచ్చి నేటికీ 4సంవత్సరాలు కావస్తున్న అప్పటినుంచి నేటి వరకు మాకు ఎటువంటి ఉద్యోగ అవకాశం కల్పించకుండా పోవడంతో మాకుటుంబాలు బ్రతుకులు మరింత అధ్వాన్నస్థితిలో జీవనం గడుపుతున్నాము.అలాగే ....మేము దశబ్దకాలం పాటు పైగా వయోజన విద్య శాఖలో ప్రభుత్వ అభివృద్ధి పథకాలను గడప గడపకు తీసుకెళ్లాము.గ్రామ సమన్వయ కర్తలుగా ఎన్నో కార్యక్రమాలను గ్రామ స్థాయిలో విజయవంతం చేసాము. ప్రస్తుత ప్రభుత్వం 18-10-2021 సాక్షర్ భారత్ మండల ,గ్రామ కో ఆర్డినేటర్లును స్వచ్ఛ భారత్ ప్రోగ్రాం లో ఉద్యోగ అవకాశం పరిశీలిస్తామని ఒక మెమో ఇచ్చారు. కాని నేటికీ మాకు ఉపాధి అవకాశం కల్పించలేదు. తక్షణమే ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి మాకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని లేకుంటే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి యిల్లు ముట్టడి స్తామని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కోన. లక్ష్మణ, సాక్షార్ భారత్ గ్రామ సమన్వయ సంఘం జిల్లా అధ్యక్షులు సకల. నాగేశ్వరరావు,తెలిపారు కార్యక్రమం లో కార్యదర్శి అనకాపల్లి రామలింగం, జంపా. ఈశ్వరరావు, ఆడారి ప్రసాద్, సి. హెచ్. వర లక్ష్మి పాల్గొన్నారు.

కోర్టు కానిస్టేబుళ్లకు ఎస్పీ దిశా నిర్దేశం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ కోర్టులలో పనిచేస్తున్న కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్, ఏఎస్ఐ మరియు కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బందితో జిల్లా ఎస్పీ కేపీ మురళీకృష్ణ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిఎస్పీ, సీఐ, ఎస్సైలకు అప్పగించిన తీవ్రమైన , సాధారణ కేసులు, ముఖ్యమైన కేసుల పురోగతి తెలుసుకొని, పోలీస్ స్టేషన్ ఎస్సైలతో, కోర్టులు , పి.సి లతో అనుసంధానం చేసుకుంటూ, సకాలంలో సమన్స్ సర్వ్ చేయడం, ఎస్.బి.డబ్ల్యూ లు ఎగ్జిక్యూట్ చేయడం, సాక్షులకు బ్రీఫింగ్ చేసి, కోర్టులో ప్రవేశపెట్టి కఠిన శిక్షలు పడే విధంగా చర్యలు చేపట్టాలని సిబ్బందికి కీ దిశా నిర్దేశం చేశారు.వివిధ కోర్టులలో జరిగే వాదనల వివరాలు ఎప్పటికప్పుడు డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్ బ్యూరో మరియు కోర్టు మానిటరింగ్ సెల్ అధికారులకు కేసుల సమాచారం తెలియజేయాలన్నారు.

ఈనెల 13న మెగా లోక్ అదాలత్ సందర్భంగా ఎక్కువ కేసులు రాజి పడే విధంగా ప్రీ లోక్ అదాలత్ నిర్వహించి, ఇరు పక్షాల ను కౌన్సిలింగ్ చేసి రాజి అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్ కేసులలో మెటీరియల్ అప్లైడ్ ను కేసు బ్రెల్ కు ముందే ప్రవేశపెట్టాలన్నారు.

ఈ సమావేశంలో ఇన్స్పెక్టర్ డి.సి.ఆర్.బి ఎస్.లక్ష్మణ్ మూర్తి, సి.ఎం.ఎస్ ఎస్సై రమణయ్య జిల్లాలోని అన్ని కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

రోడ్లపై వర్షపు నీరు - స్పందించిన సర్పంచ్

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలం లో గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కవగుంట గ్రామ ఆర్ అండ్ బి రోడ్డు మధ్యలో సుమారు ఐదు చోట్ల భారీ గుంతలు చెరువులను తలపించడంతో వాటిని గమనించిన గ్రామ సర్పంచ్ దాసరి సూర్యకుమారి వరహాలు వెంటనే నీటిని తొలగించే చర్యలుచేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మా కవగుంట గ్రామపంచాయతీ పరిసర ప్రాంతాల్లో సుమారు ఐదు గ్రానైట్ క్వారీలు ఉన్నాయి. ఈ క్వారీల ద్వారా తీసే గ్రానైట్ రాయిని లారీలు దూరం గా అధిక బరువుతో కవగుంట గ్రామం మీదుగా తరలించడం వలన గ్రామం మధ్యలో నాలుగైదు చోట్ల భారీగా గుంతలు ఏర్పడ్డాయి.దీంతో చినుకు పడితే చాలు గొయ్యలు పూర్తిగా నీటితో నిండి పోతున్నయన్నారు. అయితే ఈ రహదారి గుండా శివరాంపురం, రావికమతం, గుమ్మాలపాడు, చిన్నపాచేల, అగ్రహారం, బుడ్డి బండ, వమ్మలి, తదితర గ్రామాల ప్రజలు నిత్యం ప్రయాణాలు చేస్తూ ఉంటారు .వాహన చోదకులు, పాదచారులు,బైకిస్తులు భార్యాభర్తల పిల్లలతో ప్రయాణాలు చేసేటప్పుడు నీటిలో గొయ్యి ఎక్కడుందో తెలియని పరిస్థితి ఏర్పడటం వలన వెల్తూ వెల్తూ గొయ్యలో పడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా పరిస్థితి నెలకొంటుంది .అదేవిధంగా గ్రామస్తులు కూడా పూర్తిగా అసహనానికి గురి అవుతున్నారన్నారు. దీనిని గమనించిన సర్పంచ్ దాసరి సూర్య కుమారి వరహాలు వెంటనే స్పందించి గొయ్యలలో వున్న నీటిని బయటకు తరలించడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలు ,ఈ రహదారి గుండా వెళ్లే ప్రయాణికులు కానీ ఏ ఒక్కరు అసహనానికి గురి కాకూడదన్న ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ చొరవ తీసుకొని నీటిని బయటకు తొలగించే చర్యలు చేపట్టడం జరిగిందన్నారు . గ్రామాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపించాలని పనిచేస్తున్నప్పటికీ ఇటువంటి అసౌకర్యం కలగడం వలన చేసిన అభివృద్ధి కూడా కనిపించని పరిస్థితి నెలకొంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్వారీలు మా గ్రామపంచాయతీ రెవిన్యూ కి సంబంధించినవి కూడా కాదని, దీని మీద వచ్చే రెవిన్యూ అంతా వేరే గ్రామ పంచాయతీలు లబ్ధి పొందగా మా గ్రామ పంచాయతీ నష్టాన్ని బరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ వరకుమారి భీమన్నదొర, యూత్ ప్రెసిడెంట్ శేషు పలువురు పాల్గొన్నారు.

టెన్త్ ఫలితాల్లో సర్వజ్ఞ స్కూలు విద్యార్థుల ప్రభంజనం



పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ లో సర్వజ్ఞ స్కూల్ విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు.

మండలంలో 589 మార్కులతో ద్వితీయ స్థానం. సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నరసింగరావు మాట్లాడుతూ విద్యార్థులపై ప్రత్యేకమైన శ్రద్ధ చూపించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసారి ఎలాగైనా మండలంలో మొదటి స్థానం సాధించడమే తన యొక్క లక్ష్యమని అన్నారు.

మినీ వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ నీలిమ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఇక్కడ గవరపాలెం కర్రి పెద్దయ్య గారి ఏధిలో నూతనంగా ఏర్పాటుచేసిన మినీ వాటర్ ట్యాంక్ ని వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ సోమవారం ప్రారంభించారు. దేవనలో మంచినీటి సొకర్యం కల్పించిన కార్పొరేటర్. కొణతాల నీలిమ భాస్కర్ ను వార్డు ప్రజలు అభినందించారు. ఎన్నికల సమయంలో ఈ ప్రాంతంలో ఉన్న వాటర్ ట్యాంక్ పూర్తిగా పాడైపోవడంతో ఇచ్చిన మాట ప్రకారం ఆమె వాటర్ ట్యాంక్ నిర్మించి ప్రజలకు మంచినీటి ఎద్దడి లేకుండా చేశారు.ఈ కార్యక్రమంలో కర్రి శివన్నారాయణ, బీసెట్టి కృష్ణ అప్పారావు, కర్రి గణేష్, బొడ్డేడ శంకరరావు, పెతకం శెట్టి శ్రీను, కర్రి అప్పాజీ, మద్దాల పైడ్రాజు, నోముల లక్ష్మణరావు, పీల రాజేష్,విల్లూరు సాయి, విల్లురు చిన్న మరియు సచివాలయ సెక్రెటరీ, సచివాలయ వాలంటరీస్, మరియు వీధిలో ఉన్న మహిళలందరూ పాల్గొనడం జరిగింది.

కలెక్టరేట్ వద్ద రెడ్ క్రాస్ చలివేంద్రం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రెడ్ క్రాస్ డే పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయ ఆవరణలో రెడ్ క్రాస్ సంస్థ వారు మా చల్లని మజ్జగ చలివేంద్రం రెడ్ క్రాస్ అధ్యక్షులు డాక్టర్ జి రామ్మూర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పి.వెంకటరమణ, వైస్ చైర్మన్ డాక్టర్ హిమజ స్టేట్ కమిటీ నెంబర్ విరజ్ కమిటీ సభ్యులు వెంకట రమణ, కోశాధికారి ఎన్. కోటేశ్వరరావు పాల్గొన్నారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు చల్లని మజ్జగతో సేద తీర్చారు.

బొలిశెట్టీను సత్కరించిన తూర్పు కాపు సంఘం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం కార్యదర్శిగా నియమించబడిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావు ను అనకాపల్లి తూర్పు కాపు సంఘం పెద్దలు సత్కరించి శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు పలకా రాము మాట్లాడుతూ, శ్రీనివాసరావు,మంచి స్వభావం కలిగిన వ్యక్తి అని, నమ్మిన సిద్ధాంతాలకు నమ్మిన పార్టీకి అంకితభావంతో 35 సంవత్సరాలకు పైగా నిజాయితీగా సేవలు చేశారని కొనియాడారు, అనంతరం, కార్యదర్శి ఎడ్ల శ్రీనాథరావు, కోశాధికారి సకలా గోవిందరావు, సంఘ పెద్దలు పలక సత్యనారాయణ పప్పల ఆదినారాయణ కోట్నా అయ్యన్నదొర, సతివాడ జగదీష్, సిడగం బాబురావు, నల్లల శ్రీనివాసరావు, శుభాకాంక్షలు తెలియజేశారు

చెప్పిన పని చేశాకే ఓట్లు అడుగుతా! అమర్నాథ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): చెప్పిన పని చేశాకే మీ దగ్గరికి వచ్చి ఓట్లు అడుగుతాను. పని చేయకపోతే మీరు నాకు ఓటేయకండి..'' అని అనకాపల్లి మండలం మూలపేట గ్రామస్తులతో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్న మాటలు ఇవి. ఈ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆదివారం జరిగింది. ఇందులో పాల్గొన్న మంత్రి అమర్నాథ్ గడపగడపకు వెళ్లే సమయంలో ఒక వీధిలో తాము చాలాకాలంగా రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వంలో తాము చాలాసార్లు ప్రజా ప్రతినిధులకు చెప్పామని, అయినా ఇప్పటికీ తాము రోడ్లకు నోచుకోలేకపోతున్నామని వారు వాపోయారు. దీనిపై స్పందించిన మంత్రి అమర్నాథ్ ఈ ప్రాంతానికి తాను రోడ్లు వేయిస్తానని, రోడ్లు వేసిన తరువాతే మీ దగ్గరికి వచ్చి ఓట్లు అడుగుతానని, ఒకవేళ రోడ్లు వేయలేకపోతే తాను మీ దగ్గరికి వచ్చి ఓట్లు అడగనని చెప్పారు. ఆయన మాటలు విన్న గ్రామస్తులు ఆశ్చర్యపోయారు. గ్రామాలలోని సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడం కోసమే తాను చర్యలు తీసుకుంటున్నానని అమర్నాథ్ చెప్పారు. 'అన్ని సమస్యలను ఒకేసారి పరిష్కరించలేను కదా?' దశలవారీగా సమస్యలన్నిటిని పరిష్కరిస్తానని అమర్నాథ్ చెప్పారు. ఈ గ్రామంలో 20 లక్షల రూపాయలతో తక్షణం రోడ్ల నిర్మాణ పనులు చేపట్టాలని, మరో పది లక్షల రూపాయలతో కాలువల నిర్మాణాలు చేపట్టాలని మంత్రి అమర్నాథ్ అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. జలజీవన్ మిషన్లో భాగంగా ఇంటింటికి మంచినీటి కొళాయి ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే శారద నగర్ బ్రిడ్జి నుంచి సత్యనారాయణపురం రైల్వే అండర్ బ్రిడ్జి మీదుగా మూలపేటకు రోడ్డు కావాలని స్థానికులు మంత్రి అమర్నాథుని కోరగా త్వరలోనే ఈ రోడ్డు నిర్మాణం చేపడతామని చెప్పారు. గ్రామంలో లబ్ధిదారులకు పథకాలు ఏ విధంగా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి ఇంకా పథకాలు అందని వారిని గుర్తించి పథకాలు అందేలా చూడాలని మంత్రి అమర్నాథ్ అధికారులకు సూచించారు. గ్రామంలో కొండల మీద నివసిస్తున్న వారి ఇళ్లకు కూడా మంత్రి నడిచి వెళ్లి వారికి మంజూరైన పథకాలకు సంబంధించిన ప్రోచర్లను అందజేశారు. అనంతరం మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గ్రామ సమస్యలను ఏమాత్రం పట్టించుకోలేదని, గ్రామస్తుల మొర వినలేదని దీని ఫలితంగా గ్రామాల్లో సమస్యలు పేరుకు పోయాయని అన్నారు.ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ గ్రామంలోని వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ను సందర్శించారు.

మాజీ మంత్రి దాడిచే కళ్యాణ వేదిక ప్రారంభం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి దిబ్బ వీధి కొబ్బరి తోటలో శ్రీ సీతారామ దేవస్థానం నూతనంగా నిర్మించిన దొడ్డి నూకయ్య కళ్యాణ వేదికను మాజీ మంత్రి వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరభద్ర రావు మాట్లాడుతూ శ్రీ సీతారామ దేవస్థానం అనుబంధ సంస్థలు శ్రీ గౌరి నాట్యమండలి, శ్రీ బాల గణపతి క్రీడా సంఘం ఆధ్వర్యంలో 30 ఏళ్లకు పైగా రాష్ట్రస్థాయిలో వాలీబాల్ కబడ్డీ పోటీలు నిర్వహించడమే కాకుండా నాటిక పోటీలను కూడా నిర్వహించి ఈ ప్రాంతానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. అనకాపల్లి క్రీడలకు కలలకు పెట్టింది పేరని అన్నారు. శ్రీ గౌరి నాట్యమండలి వేదికపై దేశంలో పేరుగాంచిన పౌరాణిక, రంగస్థలం కళాకారులు, ప్రముఖ నృత్య కళాకారులు ఈ వెదికపై ప్రదర్శనలు ఇచ్చారన్నారు. అలాగే జాతీయస్థాయి వాలీబాల్ క్రీడాకారులు సైతం ఈ కొబ్బరి తోటలో జరిగిన టోర్నమెంట్లో పాల్గొన్నారు. అదేవిధంగా కొబ్బరి తోటకు పూర్వ పూర్వవైభవాన్ని తీసుకు వచ్చేందుకు సీతారామ దేవస్థానం కమిటీ పని చేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య మాట్లాడుతూ నిర్వాహకులకు జీవీఎంసీ తరపున ఏ విధమైన కార్యక్రమాలు అవసరమైన తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. వేదికను ఏర్పాటు చేసిన దేవస్థానం వారిని ఆమె అభినందించారు. కార్యక్రమంలో కళ్యాణ వేదిక విరాళ దాతలు దొడ్డి వెంకట సత్యనారాయణ (బాబు), దొడ్డి సంతోష కుమార్ లను దాడి వీరభద్రరావు శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఏ ఎం ఏ ఎల్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ విల్లూరి అప్పల స్వామి నాయుడు, 80 వార్డు ఇన్చార్జ్ కొణతాల భాస్కరరావు, 81 వ వార్డ్ ఇంచార్జ్ పీలా రాంబాబు, సీతారామ దేవస్థానం వైస్ చైర్మన్ దాడి భాస్కరరావు, గౌరవ అధ్యక్షుడు కాండ్రేగుల అప్పారావు, కోశాధికారి మద్దాల జగదీశ్వరరావు, సభ్యుడు కొణతాల త్రినాథ, అళ్ల సంతోష్, పాల్గొన్నారు. మద్దాల కృష్ణారావు స్వాగత ఉపన్యాసంతో కార్యక్రమం ప్రారంభమైంది. కార్యక్రమంలో సీతారామ దేవస్థానం కమిటీ సభ్యులు స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు

ప్యాసింజర్ రైలు ఎక్స్‌ప్రెస్‌గా మార్పు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం రోడ్‌కు ప్యాసింజర్ రైలులో టికెట్ ఛార్జీ రూ.30 మాత్రమే. ఇప్పుడు ఎక్స్‌ప్రెస్‌గా మార్పు చేసిన వాటిలో ఛార్జీ రూ.60 అయింది.

లి అనంతపురం నుంచి ధర్మవరానికి ప్యాసింజర్‌లో రూ.10 ఉండే ఛార్జీ, ఎక్స్‌ప్రెస్‌గా మార్చడంతో రూ.30కి చేరింది.

లి అనంతపురం నుంచి తిరుపతికి ప్యాసింజర్‌లో టికెట్ రూ.60 ఉండగా, ఇపుడు ఎక్స్‌ప్రెస్ కావడంతో రూ.110 అయింది.

పేదలపై అధిక ఆర్థిక భారం పడకుండా చవకైన ఛార్జీలతో గమ్యస్థానాలకు చేర్చే రైళ్లుగా ప్యాసింజర్లకు పేరుంది. ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఎక్కువ ఛార్జీలు వెచ్చించి ప్రయాణించలేని వారంతా ప్యాసింజర్ రైళ్లనే ఆశ్రయిస్తుంటారు. ఇటువంటి ప్యాసింజర్లను రైల్వేశాఖ క్రమంగా తగ్గించేస్తోంది. కొన్ని మార్గాల్లో పూర్తిగా లేకుండా చేస్తోంది. ఇటీవల వరకు ప్యాసింజర్లుగా నడిచిన వాటినే ఇప్పుడు అన్‌రిజర్వ్‌డు ఎక్స్‌ప్రెస్‌లు, స్పెషల్ ఫేర్ ఎక్స్‌ప్రెస్‌లుగా మార్పు చేసి, ఛార్జీలు పెంచేసింది.

కొవిడ్ తరవాత...

కొవిడ్ కారణంగా రైళ్లన్ని నిలిపేసిన రైల్వేశాఖ.. తరవాత క్రమంగా పునరుద్ధరిస్తూ వచ్చింది. తొలుత కేవలం రిజర్వేషన్ బోగీలతో, తర్వాత స్పెషల్ ఫేర్‌తో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌లను నడిపింది. ఆ తర్వాత పాత రైళ్లను పునరుద్ధరించింది. కొవిడ్‌కు ముందున్న ప్యాసింజర్లు అన్నింటినీ పట్టాలెక్కించలేదు. వీటిలో కొన్నింటిని పూర్తిగా ఆపేసింది. మరికొన్నింటిని ఎక్స్‌ప్రెస్‌లుగా చేసి ప్రయాణికులపై అదనపు భారం వేసింది. దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లతో పాటు తూర్పుకోస్తా జోన్‌లో ఉన్న వాల్తేరు డివిజన్‌లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

అటువైపే మొగ్గు

అన్ని డివిజన్లలో రైల్వే అధికారులు ప్యాసింజర్లను.. ఎక్స్‌ప్రెస్‌లుగా నడపటంపైనే ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు.

గుంటూరు డివిజన్ పరిధిలో కొవిడ్‌కు ముందు 60 ప్యాసింజర్లు ఉండేవి. తర్వాత అన్నింటినీ పునరుద్ధరించినప్పటికీ.. అవి స్పెషల్ ఫేర్ ఎక్స్‌ప్రెస్‌లుగా మారిపోయాయి. ఈ డివిజన్‌లో ప్రస్తుతం ఒక్క ప్యాసింజర్ రైలు కూడా లేదు.

విజయవాడ డివిజన్‌లో కొవిడ్‌కు ముందు 129 ప్యాసింజర్లు తిరిగేవి. ఇందులో 85 ప్యాసింజర్లను అన్ రిజర్వ్‌డు స్పెషల్స్‌గా మార్చారు. 26 ప్యాసింజర్లను పూర్తిగా రద్దు చేశారు. విజయవాడ-రాజమహేంద్రవరం, గుంటూరు-నరసాపురం, విజయవాడ-గుంటూరు, విజయవాడ-బెంగళూరు తదితర ప్యాసింజర్లు రద్దయిన వాటిలో ఉన్నాయి. విజయవాడ-గూడూరు, విజయవాడ-తెనాలి ప్యాసింజర్లను ఎక్స్‌ప్రెస్‌లుగా చేశారు.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుపతికి వివిధ ప్రాంతాల నుంచి గతంలో నడిపిన ప్యాసింజర్లలో తిరుపతి-అరక్కోణం, తిరుపతి-గూడూరు, తిరుపతి-నెల్లూరు ప్యాసింజర్లను పునరుద్ధరించలేదు.

తిరుపతి-కాట్పాడి, తిరుపతి-పుదుచ్చేరి, తిరుపతి-గూడూరు, తిరుపతి-గుంతకల్లు, తిరుపతి-చెన్నై, తిరుపతి-పిల్లుపురం, తిరుపతి-గుంటూరు, తిరుపతి-కదిరి దేవరపల్లెలను ఎక్స్‌ప్రెస్‌లుగా మార్చువేశారు.

వాల్తేరు డివిజన్‌లోని మన రాష్ట్ర పరిధిలో గతంలో 12 ప్యాసింజర్లు నడుస్తుండగా.. నాలుగింటినే పునరుద్ధరించారు. మిగిలిన వాటిని ఎక్స్‌ప్రెస్‌లుగా మార్చారు. ఇలా మారిన ప్యాసింజర్లలో విశాఖపట్నం-రాయ్‌పుర్, విశాఖపట్నం-రాయగడ, విశాఖపట్నం-పలాస, విశాఖపట్నం-కాకినాడ, రాయగడ-గుంటూరు రైళ్లు ఉన్నాయి.

ప్రయాణికులపై అదనపు భారం

గతంలో ప్యాసింజర్లుగా ఉండి, ఇప్పుడు ఎక్స్‌ప్రెస్‌లుగా మారిన వాటిని దాదాపు అన్ని స్టేషన్లలో నిలుపుతున్నారు. ఛార్జీల రూపంలో మాత్రం ప్రయాణికులపై అదనపు భారం వేశారు. గతంలో ప్యాసింజర్‌లో కనీస ఛార్జీ రూ.10 ఉండగా, ఇపుడు రూ.30 అయింది. అంటే కనీస ఛార్జీ రూపంలో ఒక్క ప్రయాణికుడిపై రూ.20 చొప్పున భారం పెరిగింది. అలాగే దూరాన్ని బట్టి ఛార్జీ అదనంగా రూ.60 వరకు పెరిగింది.

అమెరికాలో కాల్పులు.. తెలుగమ్మాయి మృతి

హ్యూస్టన్: అమెరికాలో జరిగిన కాల్పుల్లో తెలుగమ్మాయి మృతి చెందింది. టెక్సాస్‌లోని డాలస్‌కు ఉత్తరాన 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న అలెన్ ప్రీమియర్ దుకాణ సముదాయంలో శనివారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో ఓ దుండగుడు కాల్పులకు తెగబడ్డాడు. ఈ దుర్ఘటనలో 8 మంది దుర్మరణం పాలయ్యారు. మరో ఏడుగురికి గాయాలయ్యాయి. ఈ కాల్పుల్లో హైదరాబాద్‌కు చెందిన తాటికొండ ఐశ్వర్య కూడా మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. ఐశ్వర్య తండ్రి నర్సిరెడ్డి రంగారెడ్డి జిల్లా కోర్టులో జడ్జిగా పని చేస్తున్నారు. ఐశ్వర్య మృతితో కొత్తపేటలోని ఆమె నివాసం వద్ద విషాదం నెలకొంది.

నల్ల రంగు కారులో వచ్చిన దుండగుడు.. దుకాణాల బయటి నుంచే కాల్పులు జరిపాడు. అనంతరం అక్కడికి చేరుకున్న పోలీసులు.. దుండగుడిని కాల్చి చంపారు. కాల్పుల సమయంలో వందల మంది బయటకు పరుగెత్తిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కొంత మంది భయపడి అక్కడే దాక్కున్నారు. పోలీసులు వచ్చి దుకాణ సముదాయమంతా తనిఖీలు చేసిన తర్వాత ఇళ్లకు వెళ్లారు.

Wanted Independent House

Madhurawada, kommadi, pm palem line lo individual house or villa purchase cheyutaku kavalenu. 200 -250 sq yards lo kavalenu. Budget 2 to 2.5 cr. Compound wall undali Car parking kuda undali. Please confirm me if anybody knows.

7989422831, 9652694110

my contact numbers

FLAT for SALE

MVP colony
1250/1160 SFT
2Flats for sale,
2BHK,
2years old,

Floring granite, cup-boards, modular kitchen,car parking,lift, generator available.
South/North. facing,

UDS 40,
For details contact
KADAMBARI consultancy services,
PSR Prabhu,
9063801556,
8977901556
(wats up number)

S. Vasanta Lakshmi
9818828864
PhonePe 7840896073
Vasanta's Kitchen
TRADITIONAL HOMEMADE PICKLES & PODIS
Sector - 9, MVP Colony, Visakhapatnam - 530017.

Praveen Kolachina
9849977252
9493116339
9666386878
SRI SAI SUBHAM TOURS & TRAVELS
We are giving good service...
All Luxury Cars, Buses Available
D.No. 17-75, Ganesh Nagar, Narasimha Nagar, Akkayyapalem, Vizag
24 HOUR SERVICE

STAR Health and Allied Insurance Co. Ltd.
స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్.
మీకు ఆరోగ్య బీమా ఉందా..?
DO YOU HAVE A HEALTH CARD..?
If not, its Available Here
M.Chandra Mouli
Health Insurance Specialist
8977899939

Grab Your Retirement Home @36 Lakhs
Plan for Venture Visit
DTCP Approved
CHINCHOD I SHADNAGAR
Hyderabd to Bangalore Highway
Reach on 6300188404

లైసెన్సుడ్ ఓం శ్రీసాయిరామ్
అందరికీ ఆహ్వానం
ధ్యాన ఫౌండేషన్
శ్రీరఘు గురూజీ చే
ZOOM ONLINE FREE YOGA CLASSES ZOOM
సంకల్ప క్రియా యోగ
ఉచితం ఆనందం ఆరోగ్యం ఐశ్వర్యం FREE
మే-13 శనివారం నుండి ప్రారంభం
క్లాసులు జరుగు సమయం ఉ॥ 5 నుండి 7 వరకు (10 రోజులు) సా॥ 6 నుండి 8 వరకు
ఏదైనా ఒక బ్యాచ్‌కి హాజరు అయితే చాలు
ఉచిత రిజిస్ట్రేషన్ కోసం మీ పేరు, ఊరు వివరాలు వాట్సాప్ చేయగలరు.
(For Registration Send your Details) Whatsaap Msg Only 83411 87111
68th batch

Farm Fresh
NATURALLY RIPENED
ALPHANSO MANGOES
Rs.275/Kg.
JUST Arrived
Fresh Fruits
HEALTHY & FRESH
100% NATURAL
Sapota : Rs.120/Kg.
BOOK YOUR ORDERS KNOW
SWACHH MILLETS
NATURAL & ORGANIC PRODUCTS
9966683545

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.